ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.20.07.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఈ ఉదయం ఘనంగా ప్రారంభమైంది.
2. బోనాల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు.
3. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని రాష్ట్ర క్రీడా పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆరోపించారు.
4. రాష్ట్రంలో పలు జిల్లాలలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

............................................................

**బోనాలు:**

హైదరాబాద్ లాల్‌దర్వాజా సింహవాహిని మహాకాళి అమ్మవారి బోనాల జాతర ఈ ఉదయం ఘనంగా ప్రారంభమైంది. తొలుత అమ్మవారికి కుమ్మరి బోనం సమర్పించారు. భక్తుల ఆలయం వద్ద నాలుగు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. బోనాలు తెచ్చేవారి కోసం ప్రత్యేక క్యూలైన్ అందుబాటులో ఉంచారు. 1200 మంది పోలీసులు, 10 షీ టీమ్స్ తో ఆలయం వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా 2 మెడికల్ క్యాంపులు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. అమ్మవారిని మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దర్శించుకున్నారు. -డెస్క్

**భట్టి:**

ఆషాఢ మాస బోనాల సందర్భంగా లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారిని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత నెల 26 న గోల్కొండ బోనాలతో ప్రారంభమై , జూలై 15 బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం,13 వ తేదీ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాలు, ఈరోజు లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారి బోనాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో,మంచి వర్షాలతో పాడి పంటలతో,ఆయు ఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు.

డెస్క్

**గాంధారి మైసమ్మ బోనాల జాతర...**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాలు ఎంతో ప్రత్యేకమని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈ రోజు మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం బొక్కల గుట్ట వద్ద జరుగుతున్న గాంధారి మైసమ్మ జాతరలో మంత్రి పాల్గొని బంగారు బోనం ఎత్తుకున్నారు...ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన సంప్రదాయాలను గౌరవిస్తూ, ప్రజల నమ్మకానికి విలువ ఇవ్వడమే అసలైన ధర్మం అన్నారు..

**సౌండ్ బైట్ ....మంత్రి వివేక్ వెంకటస్వామి...**

**పీటీసీ-మంచిర్యాల**

**వేములవాడ**

వేములవాడను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్టు, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, విస్తరణలో భాగంగా శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో

బాలాలయం నిర్మాణ పనులకు శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు 2023-2024 బడ్జెట్లో 50 కోట్ల రూపాయలు 2024 -25 బడ్జెట్లో 100 కోట్ల రూపాయాలు కేటాయించినట్లు చెప్పారు.

**--------- బైట్ ఆది శ్రీనివాస్ ---------**

**పీటీసీ-రాజన్న సిరిసిల్ల**

**వాతావరణం**:

రాష్ట్రంలో పలు జిల్లాలలో మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్, జనగామ, మహబూబ్‌నగర్, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, నల్లగొండ, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, అదిలాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని ఆయా జిల్లా యంత్రాంగాలకు సూచించింది. ఈ ఏడాది నైరుతి రుతు పవనాల సీజన్‌లో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 26.23 సెంటీమీటర్ల సగటు వర్షపాతాన్ని అంచనా వేయగా... ఇప్పటివరకు 20.43 సెంటీమీటర్ల సగటు వర్షపాతం మాత్రమే నమోదైంది.

-డెస్క్

**నకిలీ కాల్ సెంటర్:**

హైదరాబాద్ బాచుపల్లిలో నకిలీ కాల్ సెంటర్ నిర్వహిస్తోన్న ముఠాను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. పక్కా సమాచారంతో దాడి చేసిన పోలీసులు పశ్చిమ బెంగాల్ కు చెందిన తొమ్మిది మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మరికొంత మంది నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు

తెలిపారు. నిందితుల వద్ద నుండి 22 మొబైల్ ఫోన్లు, పది ల్యాప్‌టాప్‌లు, హెడ్‌సెట్‌లు, కాల్ సెటప్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

-డెస్క్

**మార్నింగ్ వాక్:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఈ రోజు మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానికుల మాట్లాడితో వివరాలు తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామనీ... స్థానిక సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి, పరిష్కారానికి కృషి చేస్తానని అయిలయ్య చెప్పారు.

-పీటీసీ, యాదాద్రి

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------------

**గరుడ ట్రస్ట్:**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో... తిరుమల శ్రీవాణి ట్రస్ట్ తరహాలో 'గరుడ ట్రస్ట్' ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ ఈవో వెంకటరావు ఓ ప్రకటనలో తెలిపారు. 5 వేల రూపాయల గరుడ టికెట్ పై ఒక్కరికి మాత్రమే అనుమతిస్తామని స్పష్టం చేశారు. ఈ టికెట్ ద్వారా ఉదయం సుప్రభాత సేవ నుంచి రాత్రి పవళింపు సేవ వరకు ఏ సమయంలోనైనా

స్వామివారి దర్శనానికి అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి అవసరమైన అనుమతులు అభించిన అనంతరం ట్రస్ట్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

-పీటీసీ, యాదాద్రి

**ఎంపీడీవో సరెండర్:**

ఆసిఫాబాద్ జిల్లా కౌటాల ఎంపీడీవో రమేష్ ను పంచాయతీరాజ్ శాఖ కమిషనరేట్ కు సరెండర్ చేస్తూ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఉత్తర్వులు విడుదల చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారన్న కారణాలతో క్రమశిక్షణా చర్యలు చేపట్టారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులను అసభ్య పదజాలంతో దూషించిన ఘటనపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు అందింది. దీనిపై సమగ్ర విచారణ జరిపిన అనంతరం రమేష్ ను కమిషనరేట్ కు సరెండర్ చేసినట్లు.... ఆయన స్థానంలో కాగజ్ నగర్ ఎంపీడీవో ప్రసాద్ కు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు అధికారులు తెలిపారు.

- ఆసిఫాబాద్, పిటిసి

**బోనాలు, ఆసిఫాబాద్:**

ఆషాడ మాసం, చివరి ఆదివారం కావడంతో ఆసిఫాబాద్ జిల్లాలోని పోచమ్మ మైసమ్మ వంటి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు. ఆసిఫాబాద్ మండలం ఎల్లారం పోచమ్మ ఆలయంలో స్థానిక శాసనసభ్యులు కోవలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌటాల మండలం కంకాలమ్మ ఆలయాన్ని సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, మాజీ శాసనసభ్యులు కోనేరు కోనప్పలు దర్శించుకొని పూజలు నిర్వహించారు.

- ఆసిఫాబాద్, పిటిసి

**అదనపు కలెక్టర్- జనగామ:**: వసతి గృహ సంక్షేమ అధికారులు అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలని జనగామ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్

కుమార్ ఆదేశాలు ఇచ్చారు. జనగామ యశ్వంతపురం గ్రామంలోని పోస్టుమెట్రిక్ బీసీ వసతి గృహాన్ని వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రవీందర్ తో కలిసి అదనపు కలెక్టర్ నిన్న రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారులు, సిబ్బంది విధులలో సమయ వేళలు పాటించడంతో పాటు స్థానికంగా నివాసం ఉండాలన్నారు. వసతి గృహాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని, కొత్తగా చేరిన విద్యార్థులతో ఐకమత్యంగా మెలుగుతూ వారిని వసతి గృహానికి అలవాటయ్యే వరకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఆరోగ్యంతో పాటు పరిశుభ్రత నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

- పిటిసి, జనగామ

**రాష్ట్రీయ బాల పురస్కార్:**

భారత ప్రభుత్వం మహిళా, శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ ద్వారా అందించే ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కోసం... అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు. ధైర్యం, కళ, సంస్కృతి, శాస్త్ర సాంకేతికత, క్రీడలు, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ అనే 6 అంశాలలో అత్యుత్తమ ప్రతిభ గల విద్యార్థులు awards.gov.in అనే వెబ్ సైట్ ద్వారా ఈనెల 31వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

- పీటీసీ నల్లగొండ

**డీఈవో:**

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీఎస్)లో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరంలో వివిధ కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీచేసేందుకు ఈనెల 22న స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ జరుగుతుందని, రాజన్న

సిరిసిల్ల జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని డీఈవో కోరారు.

- పీటీసీ నల్లగొండ

**వాటర్ ఫాల్స్:**

ఆసిఫాబాద్ జిల్లాలో అనేక ప్రాంతాల్లో ప్రకృతి సిద్ధమైన జలపాతాలు ప్రకృతి ప్రేమికులను ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాటర్ ఫాల్స్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో చింతల మాదర జలపాతం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

- ఆసిఫాబాద్ జిల్లా పిటిసి

**సాగర్:**

సాగు నీటి అవసరాల నిమిత్తం నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా ఎన్ఎస్పీ అధికారులు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 567అడుగులకు చేరింది. 60వేల క్యూసెక్కుల వరదనీరు వస్తుండగా ఎడమ కాలువ ద్వారా 1800 క్యూసెక్కులు, హైదరాబాద్ తాగునీటి అవసరాల నిమిత్తం మరో 1400 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.. శ్రీశైలం ప్రాజెక్టుకు జూరాల, సుంకేసుల జలాశయాల ద్వారా దాదాపు లక్షా, 40వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుండటంలో శ్రీశైలం కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో 60వేల క్యూసెక్కుల నీటికి సమానమైన విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. - పీటీసీ నల్లగొండ

**అయ్యప్ప స్వామి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో అయ్యప్ప స్వామి ఆలయంలో ముక్కోటి కుంకుమర్చానలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. శ్రీ రాజాశ్యామల, శ్రీ వారహి సహిత,

శ్రీ లలిత త్రిపుర సుందరి, శ్రీ అష్టలక్ష్మి సహిత, శ్రీ లక్ష్మి నారాయణ దేవాలయాలలో ముక్కోటి కుంకుమర్చానలు నిర్వహిస్తున్నారు. శ్రీ లలిత త్రిపుర సుందరి అమ్మవారు శాఖంబరి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.

-పీటీసీ, సిరిసిల్ల

**వాకిటి శ్రీహరి:**

పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేయాలని ప్రయత్నించిందని రాష్ట్ర క్రీడా పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆరోపించారు. నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 29 కోట్ల రూపాయల విలువచేసే వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి  మాట్లాడుతూ... మహిళల ఆర్థిక ప్రగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలుచేస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళల ను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతుందన్నారు.

- పిటిసి నిర్మల్

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

--------------------